**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది.06-09-2021.**

# <u>మహిళా పోలీసులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశమైన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు.</u>

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ ఉద్యోగ నియమకంలో భాంగంగా వార్డు మహిళా సంరక్షణా కార్యదర్శులు మరియు గ్రామ మహిళా సంరక్షణా కార్యదర్శు(WMSK/GMSK)లను నియమించడం జరిగింది. నూతనంగా వారిని మహిళా పోలీసులుగా పోలీస్ వ్యవస్థలో విలీనం చేస్తూ ఉత్తర్వులను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా పోలీసులకు రెండు సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకున్న క్రమంలో వారికి ప్రొబేషన్ డిక్లర్ చేయడానికి గాను డి.జి.పి., ఏ.పి. శ్రీ గౌతం సవాంగ్, ఐ.పి.ఎస్. గారి ఆదేశాల మేరకు విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్. గారి పర్యవేక్షణలో విజయవాడ నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్‌లలో ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్‌లు మహిళా పోలీసులకు మూడు రోజుల పాటు ఓరియంటేషన్ క్లాసులు నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ది.06.09.2021వ తేదీన పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ కమీషనర్ గారు మహిళా పోలీసులతో సమావేశం అయినారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ...నూతనంగా ఆంధ్రద్రేశ్ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంరక్షణ కార్యదర్శు(ఎమ్.ఎస్.కె)లను మహిళా పోలీసులుగా నియమించడం జరిగిందని, వారు పోలీస్ వ్యవస్థకు అంతర్భాంగమని, ప్రొబేషన్ క్లీయర్ చేయడానికి మూడు రోజులు నిర్వహించిన ఓరియంటేషన్ క్లాసులలో బాగంగా రాజ్యాంగం గురించి, వివిధ చట్టాల గురించి, వారికి ఇచ్చిన జాబ్ చార్ట్ ప్రకారం ఏ సందర్భాలలో పోలీసువారికి ఏవిదంగా సహాయ సహకారాలు అందించాలి అనేది వివరించడం జరిగిందని, ప్రొబేషన్ డిక్లర్ చేయడానికి నిర్వహించే వ్రాత పరిక్షకు అందరూ సిద్ధంగా ఉండాలని, ఎలాంటి ఆపోహలకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ నితీ నిజాయితితో విధులు నిర్వహించి పోలీస్ డిపార్ట్ మెంట్‌కు మంచి పేరు తీసుకురావలని పోలీస్ కమీషనర్ గారు వారికి తెలియజేశారు.

అనంతరం పోలీస్ కమీషనర్ గారు ఈ సమావేశంలో పాల్గొన్న మహిళా పోలీసుల యొక్క అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గారితో మహిళా పోలీసులు మాట్లాడుతూ... పోలీస్ వ్యవస్థతో కలిసి పనిచేయడం చాలా సంతోషంగా ఉంది అని, సమాజానికి పోలీస్ వ్యవస్థ ద్వారా సేవ చేయడం ఇది మాకు ఒక మంచి అవకాశం అని అన్నారు. అనంతరం వారి సందేహాలను కూడా నివృత్తి చేశారు.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి మేరీ ప్రశాంతి, సి.ఎస్.డబ్ల్యూ. డి.సి.పి. కుమారి ఎ.బి.టి.ఎస్.ఉదయ రాణి, స్పెషల్ బ్రాంచ్ ఏ.సి.పి. శ్రీ రవికాంత్, నార్త్ ఏ.సి.పి. శ్రీమతి షేక్ షాను, సి.సి.ఆర్.బి. ఏ.సి.పి. శ్రీ కె.వెంకటేశ్వరరావు గారు, హెడ్‌క్వార్టర్ ఏ.సి.పి. శ్రీ చెంచి రెడ్డి మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

--x--